


Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక




సోమవారం 01-09-2025 | పేజీలు: 08 | వెల:4రూపాయలు | తెలంగాణ మెయిన్ ఎడిషన్ | www.edikadanijam.com | ఎడిటర్: బాల్‌రాజ్ గౌడ్

## 35 ఏళ్ల తర్వాత శ్రీనగర్‌లో కశ్మీర్ పండిట్ల రథయా



శ్రీనగర్: వినాయక చతుర్థి వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా కొనసాగుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా పలుచోట్ల భక్తులు అట్టహాసంగా ఊరేగింపులు నిర్వహిస్తూ చివరిగా నిమజ్జనంతో గణపతులు వీడ్కోలు పలుకుతున్నారు. గణేష్ చతుర్థి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నాడు శ్రీనగర్‌లో కశ్మీర్ పండిట్లు రథయాత్ర నిర్వహించారు. 35 ఏళ్ల క్రితం కశ్మీర్‌లో తీవ్రవాదం మొదలైనప్పటి నుంచి కశ్మీర్ పండిట్లు రథయాత్ర నిర్వహించడం ఇదే మొదటిసారి. శ్రీనగర్‌లోని హబ్బ కదల ఏరియాలోని గణపతియార్ ఆలయం నుంచి ఊరేగింపు ఈ యాత్ర ప్రారంభమైంది. కశ్మీర్ పండిట్లు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉల్లాసంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారని, జీలం నదిలో గణేశ నిమజ్జనంతో రథయాత్ర పూర్తయిందని కార్యకర్త సంజయ్ టికూ తెలిపారు. కశ్మీర్ లోయలో తీవ్రవాదం తలెత్తినప్పటి నుంచి వినాయక చతుర్థి ఊరేగింపు నిర్వహించడం అయన అన్నారు. 'ప్రకృతి వైపరీత్యాలు ఆగిపోయి, కుల, మత భేదాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జీవించాలని గణనాథుని మేము ప్రార్థించమని అయన అన్నారు. ప్రకృతి వైపరీత్యాల నుంచి ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం కలగరాదని ఈ సందర్భంగా ప్రార్థనలు చేశాం' అని టికూ అన్నారు. గణపతి నిమజ్జనాన్ని కశ్మీర్ పండిట్లు గత మూడేళ్లుగా జరుపుకొంటున్నట్టు పండిట్ నేత ఒకరు తెలిపారు. కశ్మీర్ పండిట్లు నిర్వహించిన ఐదు రోజుల గణేష్ చతుర్థి ఉత్సవాలు ఘనంగా ఆదివారంతో ముగిసాయి.

## యువతే కాంగ్రెస్‌పార్టీకి, దేశానికి

# బ్రాండ్ అంబాసిడర్లు



* 21 ఏళ్ల వయసు నుంచే ఎమ్మెల్యేలుగా పోటీ చేసేందుకు రాజ్యాంగ సవరణ అవసరమని
* పేదలు, అణగారిన వరాల కోసం నిరంతరం కృషి చేస్తున్నకేసీ వేణుగోపాల్ ను ప్రశంసించారు
* కేవలం 55 రోజుల్లోనే 11,055 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసినట్లు
* యువతే భారత దేశానికి, కాంగ్రెస్ పార్టీకి నిజమైన శక్తి అని , వారే బ్రాండ్ అంబాసిడర్లు

హైదరాబాద్ : మన భారత దేశానికి యువతే గొప్ప బలమని, వారికి చదువు ఒక అద్భుతమైన వరమని, శక్తివంతమైన ఆయుధమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యువత అన్ని రంగాల్లో రాణించాలనే లక్ష్యంగా తెలంగాణలో 'యంగ్ ఇండియా' పేరిట వివిధ కార్యక్రమాలు ప్రారంభించామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేరళలోని అలప్పుజలో జరిగిన 'ఎంపీ మెరిట్ అవార్డు–2025 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ పాల్గొని విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. స్థానిక ఎంపీ, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పేదలు, అణగారిన వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తున్నకేసీ వేణుగోపాల్ ను ప్రశంసించారు. ఆయన ప్రారంభించిన మెరిట్ అవార్డులు విద్యార్థులను ప్రోత్సహించడానికి ఎంతగానో దోహదపడుతున్నాయని అయన పేర్కొన్నారు. కేరళ విద్యా వ్యవస్థ దేశానికి ఆదర్శమని, తెలంగాణలో కూడా విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర జీడీపీని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల కు చేర్చడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేవలం 55 రోజుల్లోనే 11,055 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేసినట్లు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ వంటి ప్రాజెక్టులు ఇప్పటికే ప్రారంభించినట్లు అయన వివరించారు. నేటి యువత రాజకీయాల్లో క్రియాశీలకంగా పాల్గొనాలని, ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సీఎం పిలుపునిచ్చారు. అదేవిధంగా 21 ఏళ్ల వయసు నుంచే ఎమ్మెల్యేలుగా పోటీ చేసేందుకు రాజ్యాంగ సవరణ అవసరమని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. యువతే భారత దేశానికి, కాంగ్రెస్ పార్టీకి నిజమైన శక్తి అని , వారే బ్రాండ్ అంబాసిడర్లు అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# 20 ఏళ్లుగా కదలని 379 కేసులు..

అవినీతి కేసులు విచారణ దశలోనే కొన్ని సంవత్సరాల తరబడి నిలిచిపోవడం దేశ న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యగా మారిపోయింది. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) తాజా నివేదిక ఈ పరిస్థితిని మరింత స్పష్టంగా వెలుగులోకి తెచ్చింది. కేసులు ప్రారంభమై దశాబ్దాలైనా అవినీతి కేసులు ఇంకా కోర్టుల్లో పెండింగ్‌లోనే ఉన్నాయని తెలుస్తోంది. సీవీసీ వార్షిక నివేదిక ప్రకారంగా ప్రస్తుతం భారత దేశవ్యాప్తంగా సీబీఐ దర్యాప్తు చేసిన 7,072 అవినీతి కేసులు వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయని తేలాయి. వాటిలోనే 379 కేసులు 20 సంవత్సరాలకు పైగా తీర్పు కోసం ఎదురు చూస్తుండటం న్యాయ వ్యవస్థలో జాప్యం ఎంత తీవ్రంగా ఉందో చూపిస్తుంది.

## నివేదికలో పేర్కొన్న వివరాల ప్రకారం

1,506 కేసులు 3 సంవత్సరాల కంటే తక్కువ కాలంగా, 791 కేసులు 3–5 సంవత్సరాలుగా, 2,115 కేసులు 5–10 సంవత్సరాలుగా, 2,281 కేసులు 10–20 సంవత్సరాలుగా ఎక్కడి కేసులు అక్కడే ఉన్నాయి. మరో 379 కేసులు 20 సంవత్సరాలకు పైగానే పెండింగ్‌లో ఉన్నాయి. ఈ కేసులే కాకుండా, నిందితులు దాఖలు చేసిన అప్పీళ్లు, సవరణలు కూడా కోర్టుల్లో మిగిలిపోయాయని వెల్లడించారు. ప్రస్తుతం 13,100 అప్పీళ్లు/సవరణలు హైకోర్టులు, సుప్రీంకోర్టులో విచారణ కోసం ఎదిరిచూస్తున్నాయి. వాటిలో కొన్ని అప్పీళ్లు రెండు దశాబ్దాలుగా తీర్పు కోసం ఎదురుచూస్తుండటం గమనార్హం.

## విడాకులిచ్చిన భర్తకు జాక్‌పాట్

పెళ్లయిన 15 ఏళ్ల తర్వాత భార్యకు విడాకులిచ్చిన భర్తకు దిమ్మతిరిగే జాక్‌పాట్ తగిలింది. న్యూజెర్సీకి చెందిన మైక్ వీరేన్కీ, 15 సంవత్సరాలుగా ఏ పని చేయకుండా కాలిగా ఉన్నాడని అతని భార్య విడాకులు కోరింది. అతని కనీస అవసరాలను కూడా తీర్చలేకపోతున్నాడని ఆమె కోర్టులో వాపోయింది. ఆమె వాదనలను విన్న కోర్టు విడాకులను మంజూరు చేసింది. భర్త నుండి భరణంగా కొంత డబ్బును తీసుకుని ఆమె వెళ్ళిపోయింది. ఆ తర్వాతే అతని జీవితం ఊహించని మలుపు తిరిగింది. గతంలో అతను కొన్న లాటరీ టికెట్‌కు రూ.2.28 వేల కోట్లు జాక్‌పాట్ తగిలింది. ఈ వార్త అతని జీవితాన్ని ఒక్కసారిగా మార్చివేసింది. ఈ విషయం తెలిసిన నెటిజన్లు ఆశ్చర్యపోయి, రకరకాలుగా స్పందించారు. 'డబుల్ జాక్‌పాట్ కొట్టావ్ బ్రో' అని కొందరు, 'నిన్ను వదిలివెళ్లిన భార్య ఇప్పుడు డబ్బు చూసి మళ్ళీ తిరిగి వస్తుంది' అని మరికొందరు చెప్పుకొచ్చారు. ఈ సంఘటన భర్త జీవితంలో ఒక అద్భుతమైన మలుపును తీసుకువచ్చింది. ఇది అతనికి అదృష్టం, అలాగే కొత్త జీవితాన్ని తెచ్చిపెట్టింది.



## అన్ని పార్టీల నాయకులను కలుపుకొని

# గవర్నర్‌ను కలుస్తాం

హైదరాబాద్ : అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో సోమవారం గవర్నర్ జిష్ణువర్మ దేవ్ ను కలవనున్నామని, బీసీ బిల్లు పరిస్థితి వివరిస్తామని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. అసెంబ్లీ ఆవరణలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా అనేక అంశాలు ప్రస్తావించారు.

రాష్ట్రపతి, ప్రధాని అపాయింట్మెంట్ అడుగుతున్నామని, కానీ ఇవ్వడం లేదని అయన అన్నారు. తమ విధానం తాము గవర్నర్‌కు వివరిస్తామని, ఆ తర్వాత గవర్నర్ నిర్ణయమని పొన్నం ప్రభాకర్ అన్నారు. న్యాయ పరంగా అన్ని విషయాలు తెలుసుకొని బిల్లు రూపొందించామన్నారు. సభలో అందరికి ఏకాభిప్రాయం ఉన్న విషయాన్నిగవర్నర్ పరిగణనలోకి తీసుకోవాలని అయన కోరారు. సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహిస్తామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే ఎన్నికలకు వెళ్తామని చెప్పారు. తాను కూడా లా చేశానని, అయితే ప్రాక్టీస్ చేయలేదని, తనకు అవగాహన లేకుండా మాట్లాడటం పొన్నం ప్రబర్ చెప్పుకొచ్చారు.

## "ప్రతిపక్ష గొంతు నొక్కుతున్నారు, అసెంబ్లీలో మాకు మాట్లాడే అవకాశం ఇవ్వడం



హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో మరోసారి హాట్‌గా మారాయి. బీఆర్ఎస్ నాయకులు సభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం గన్‌పార్క్ వద్ద నేతలు ఆందోళన దిగారు. గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "ప్రతిపక్ష గొంతు నొక్కుతున్నారు, అసెంబ్లీలో మాకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు" అంటూ హరీష్ రావు మండిపడ్డారు. పీసీ ఘోష్ కమిషన్ ఓ ట్రాష్ అని అయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్క ఎకరానికి కూడా నీళ్లు అందించలేదని ఆరోపిస్తున్నారు, నిరూపిస్తే రాజీనామా చేస్తా అంటూ హరీశ్ రావు మీడియాముఖంగా సవాల్ విసిరారు. కాగా, అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై చర్చ సందర్భంగా అధికార ప్రతిపక్షాల మధ్య వాగ్వాదం తీవ్రస్థాయికి వెళ్ళింది. హరీశ్ రావు మాట్లాడుతూ, "ఈ కమిషన్ నివేదిక చెత్త నివేదిక, ఇది కోర్టులో నిలబడదు" అని ఘాటుగా విమర్శించారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు ప్రతివాదించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సభ్యులు కమిషన్ రిపోర్ట్ కాపీలను చించి నిరసన తెలియజేశారు. నేతలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియం ముందు ఆందోళనకు దిగారు. అయితే, హరీశ్ రావు ప్రసంగం జరుగుతుండగా స్పీకర్ మైక్ కట్ చేయడంతో బీఆర్ఎస్ సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడంతో సభను వాకౌట్ చేసి గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నేతలు ఆందోళన కొనసాగించారు.

ఇది కద నిజం
www.idikadanijm.com

# నిన్ను మిస్ అవుతున్న



సూపర్ స్టార్ మహేశ్‌బాబు తనయుడు గౌతమ్ పుట్టినరోజు నేడు. ఈ నేపథ్యంలో మహేశ్ బాబు ట్వీట్ చేశారు. 'ఈ బర్త్‌డేకి నిన్ను చాల మిస్ అవుతున్నా' అంటూ కుమారుడు గౌతమ్‌ను ఉద్దేశించి మహేష్ బాబు ట్విట్టర్లో పోస్టు పెట్టారు. 'ప్రతిసారీ నీ పుట్టినరోజు నాడు నేను నీ పక్కనే ఉంటాను. ఈసారి లేకపోవడం కాస్త బాధగా ఉంది' అని మహేశ్ బాబు ఎమోషనల్ అయ్యారు. మహేష్ బాబు గౌతమ్ గతంలో దిగిన ఫొటోను అయన ట్విట్టర్లో షేర్ చేశారు. 19వ వసంతంలోకి అడుగుపెట్టిన గౌతమ్‌కు మహేష్ బాబు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. 'నా ప్రేమ నీకెప్పుడూ తోడుగా ఉంటుంది అని చెప్పుకొచ్చారు. ఎప్పటికీ ఇలాగే ప్రకాశిస్తూ మరింత ఎత్తుకు ఎదగాలి' అని మహేష్ బాబు ట్విట్టర్ వేదికగా విషెస్ తెలియజేశారు. మహేశ్ బాబు అభిమానులు పలువురు నెటిజన్లు గౌతమ్‌కు శుభాకాంక్షలు చెప్పారు. మహేశ్ ప్రస్తుతం 'ఎస్ఎస్ఎంబీ29' సినిమా షూటింగ్‌లో ఉన్నారు. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కబోతున్న సినిమా ఇది. ప్రియాంకాచోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ మూవీలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. కాగా ఇప్పటికే మూడు షెడ్యూళ్ల షూటింగ్ పూర్తి చేసుకుంది. కొత్త షెడ్యూల్‌ను నైరోబి, టాంజానియాల్లో ప్లాన్ చేస్తున్నారు.

# అల్లు ఫ్యామిలీని పరామర్శించిన పవన్ కళ్యాణ్



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అల్లు అరవింద్ కుటుంబ సభ్యులను ఆదివారం నాడు వారి గృహంలో పరామర్శించారు. శనివారం దివంగత అల్లు రామలింగయ్య సతీమణి, అల్లు అరవింద్ మాతృమూర్తి అల్లు కనకరత్నం మరణించిన సంగతి విదితమే! గత కొంతకాలంగా వృధ్యాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె శనివారం తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు. శనివారం సాయంత్రం కోకాపేటలో అంత్యక్రియలు జరిగాయి.పవన్ కల్యాణ్ వైజాగ్‌లో ఏర్పాటు చేసిన 'సేనతో సేనాని' సభతో బిజీ కావడం వల్ల శనివారం జరిగిన అంత్యక్రియలు అయన కార్యక్రమాలకు హాజరు కాలేకపోయారు. ఆదివారం ఉదయాన్నే పవన్ అల్లు అరవింద్ ఇంటికి చేరుకుని కనకరత్నమ్మకు నివాళి అర్పించారు. అరవింద్, బన్నీలతో కాసేపు పవన్ మాట్లాడారు. శనివారం కార్యక్రమాలు పూర్తయ్యే వరకూ పవన్ భార్య అన్నా లెజినవా అక్కడే ఉన్న సంగతి తెలిసిందే!




# వరుణ్ సందేశ్
# ది కానిస్టేబుల్

గత సంవత్సరం రెండు విభిన్న మూవీస్ లో అందరిని అలరించిన వరుణ్ సందేశ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న నూతన చిత్రం 'కానిస్టేబుల్'. మధులిక వారణాసి హీరోయిన్గా నటించగా రవి వర్మ, మురళీ ధర్ గౌడ్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఆర్యన్‌సుభాన్ ఎస్. కే దర్శకత్వంలో బలగం జగదీశ్ నిర్మించారు. ఇప్పటికే విడుదల చేసిన పాట మంచి స్పందనను తీసుకు వచ్చింది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఔట్ అండ్ ఔట్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్గా ఈ చిత్రం రూపొందినట్లు ఈ మూవీ ట్రైలర్‌ను చూస్తే అర్థమవుతోంది. ఓ ప్రాంతంలో వరుస హత్యలు జరుగడం, అప్పుడే కొత్తగా విధుల్లోకి వచ్చిన కానిస్టేబుల్ ఈ కేసు విషయంలో ఆసక్తి చూపడం తదనంతరం జరిగిన పరిణామాలు, ఎందుకు హత్యలు చేస్తున్నారు, ఎంతమంది ఉన్నారు, హీరో ఎలా ఎదుర్కొన్నాడనే కథకథనాల నేపథ్యంలో సినిమా మంచి థ్రిల్లింగ్ జానర్‌లో సాగనుంది. అయితే.. ప్రొడక్షన్ స్టాండర్డ్స్ విషయంలో చాలా వెనుకబడ్డట్టు స్పష్టంగా అర్థమవుతోంది

# హారర్ జానర్ చిత్రంలో
# నేషనల్ క్రష్ రష్మిక మందన్నా



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ ప్రస్తుతం చాల బిజీగా ఉంది. ఇటీవలే 'కుబేర' చిత్రంతో ప్రేక్షకుల్ని ఒక రేంజ్లో పలకరించింది బెంగళూరు బ్యూటీ. ఈ దీపావళికి 'థామా' తో అలరించడానికి రష్మిక సిద్ధమవుతోంది. ఆయుష్మాన్ ఖురానాతో రష్మిక నటించిన హారర్ లవ్‌స్టోరీ ఇది. అక్టోబరు 21న ప్రేక్షకుల ముందుకు ఈ సినిమా రానుంది. తాజా సమచారం ప్రకారం రష్మిక హిట్ హారర్ ఫ్రాంఛైజీల చిత్ర విషయంలోనూ రష్మిక పేరు తెగ వినిపిస్తోంది.'కాంచన' సిరీస్ సినిమాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన రాఘవ లారెన్స్ ప్రస్తుతం 'కాంచన 4' తెరకెక్కిస్తున్న సంగతి విదితమే! లారెన్స్ హీరోగా నటిస్తూ తెరకెక్కిస్తున్న చిత్రం ఇది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. ఇందులో పూజా హెగ్డే, నోరా ఫతేహి ప్రధాన పాత్రధారులుగా నటించబోతున్నారు. ఇప్పుడు ఈ చిత్రంలో రష్మికను ఓ ప్రత్యేక పాత్ర కోసం చిత్ర బృందం సంప్రదించారని సమాచారం. ఇప్పటికే చర్చలు కూడా పూర్తయ్యాయని తెలుస్తోంది. ప్రస్తుతం రష్మిక నటించిన తెలుగు సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్' కూడా విడుదలకు రెడీగా ఉంది.

# నా పిల్లల్ని నేను కనలేదు
# డబ్బులిచ్చి ఆమెతో



ప్రముఖ అందాల శృంగార తార సన్నీ లియోన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు శృంగార తారగా నీలి ప్రపంచాన్ని ఒక ఊపు ఊపిన ఈ భామ. ఆ తరువాత ఆ వృత్తి నుంచి బయటకు వచ్చి బాలీవుడ్ లో నటిగా స్థిరపడింది. డేవిడ్ వెబర్ ను పెళ్ళాడిన ఈ సుందరి ముగ్గురు పిల్లలకు తల్లిగా కూడా మారింది. అయితే వారికి ఆమె జన్మనివ్వలేదట. సరోగసీ ద్వారా ఇద్దరు పిల్లలకు జన్మనివ్వగా, ఒక పాపను మాత్రం దత్తత తీసుకుందట. తాజాగా తన సరోగసీ ప్రయాణంపై సన్నీ మొదటిసారి నోరువిప్పింది. బాలీవుడ్ హీరోయిన్ సోహా అలీఖాన్ పాడ్ క్యాస్ట్ కు హాజరైన సన్నీ.. తన బిడ్డలా గురించి మాట్లాడింది. తనకు బిడ్డలను కడుపులో మోయడం ఇష్టం లేకనే సరోగసీ ద్వారా పిల్లలకు జన్మనిచ్చినట్లు తెలిపింది. ' మొదట నుంచి నాకు ఒక బిడ్డను దత్తత తీసుకోవాలని ఉండేది. మొదటిసారి ఐవిఎఫ్ ఫెయిల్ అయ్యాకా.. బిడ్డ దత్తతకు మేము అప్లై చేసాం కూడా. అప్పుడే ఒక పాపను దత్తత తీసుకున్నాం.

ఇక సరోగసీనే ఎందుకు ఎంచుకున్నాను అంటే.. నాకు కడుపులో బిడ్డను మోయడం ఇష్టం లేదు. అందుకే ఒక మహిళను ఎంచుకొని ఆమె కడుపులో మా బిడ్డను పెంచాం. దానికి చాలా డబ్బు ఖర్చు చేసాం. ఆమెతో పాటు ఆమె భర్తకు కూడా మేము డబ్బులిచ్చాం. మా బిడ్డల వలన ఆమె ఒక ఇల్లు కట్టుకుంది. మొదటి భర్తకు విడాకులిచ్చి రెండోపెళ్లి చేసుకుంది' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం సన్నీ వ్యాఖ్యలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి.చాలామంది సెలబ్రిటీలు ఇలానే అందాన్ని కాపాడుకోవడానికి సరోగసీ వెంటపడుతున్నారు. ప్రియాంక చోప్రా, నయనతార, శిల్పాశెట్టి ఇలా చాలామంది సెలబ్రిటీలు సరోగసీ ద్వారా తల్లులు అయినవారే. బిడ్డను మోయడం అనేది ఒక అందమైన అనుభూతి. అనారోగ్య సమస్యల వలన సరోగసీకి వెళ్తే ఒకే కానీ, ఇలా అందాన్ని కాపాడుకోవడం కోసం అయితే అది చాలా దారుణమని పలువురు కామెంట్స్ చేస్తున్నారు.